www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 21 డిసెంబర్ 2023

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కడప అర్బన్
లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య ఆధ్వర్యంలో బుధవారం లోహియా నగర్‌కు చెందిన పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. నిరుపేదల్లైన 20 కుటుంబాలకు చెందిన వారికి మునిరావు వీధిలోని సంస్థ కార్యదర్శి లయన్ కొండూరు జనార్ధన రాజు కార్యాలయంలో దుప్పట్లు అందజేశారు. పసల చిన్నవీరన్న మనవడు హరి 11వ పుట్టినరోజు సందర్భంగా కార్యక్రమాన్ని చేపట్టారు. వేడుకల్లో పసల వీరయ్య, డేవిడ్ రాజ్, విజయ్ కుమార్ బాబు, గొబ్బూరి కోటేశ్వరరావు, సతీష్, బాబు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న జనార్దనరాజు

అదే జోరు.. ఆందోళనల హోరు..

- బిక్షాటన, సాష్టాంగ నమస్కారాలతో నిరసన
- జిల్లా వ్యాప్తంగా 9వ రోజు కొనసాగిన సమ్మె

అంగన్వాడీలు నిర్వహిస్తున్న సమ్మె రోజురోజుకూ ఉధృతం అవుతోంది. రోజుకో వినూత్న రీతిలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తమ నిరసనను తెలియజేస్తున్నారు. బుధవారం జిల్లాలోని చాలా ప్రాంతాల్లో భిక్షాటన చేస్తూ, సాష్టాంగ నమస్కారాలు చేస్తూ వినూత్నంగా నిరసన తెలిపారు. ఆయా కార్యాలయాల ఎదుట బైటాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంగన్వాడీలు మాత్రం సమస్యలు పరిష్కారం చేసేంత వరకు సమ్మె విరమించేది లేదంటూ నినాదాలు చేశారు. అంగన్వాడీల సమ్మెకు పార్టీలు, ప్రజలు, ప్రజా సంఘాల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తోంది.

ప్రజాశక్తి-కడప అర్బన్
కడప రూరల్ ఐసిడిఎస్ ఆఫీసు ఎదుట అంగన్వాడీలు బుధవారం 9వ రోజులుగా నిర్వహిస్తున్న సమ్మెకు మద్దతుగా బిక్షాటన చేపట్టారు. బిక్షాటనతో అయినా ప్రభుత్వానికి కనివిప్పు కలగాలని సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి పి.వెంకటసుబ్బయ్య, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డి.ఎం.ఓబులేసు పేర్కొన్నారు. 2019 ఎన్నికల ముందు అంగన్వాడీ టీచర్లకు తెలంగాణ కన్నా అదనంగా రూ.వెయ్యి జీతం పెంచుతానని ప్రకటించారని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నర సంవత్సరం గడిచిన ఒక్క రూపాయి కూడా పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్.నాగలక్ష్మి, బి.సంటెమ్మ ఎ.స్వర్ణలత, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. **వేంపల్లె** : జగనన్న మా సమస్యలు అలకించూ అంటూ అంగన్వాడీలు విన్నూత్నంగా సాష్టాంగ నమస్కారం చేసి సమ్మె చేశారు. అంగన్వాడీ సమస్యలను పరిష్కారించాలని సిఐటియు, ఎఐటియుసి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వేంపల్లెలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద చేపట్టే అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపారు. రోడ్డుపై పడుకొని జగనన్న అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సాష్టాంగ నమస్కారం చేసి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిఐటియు, ఎఐటియుసి నాయకులు లలిత సరస్వతి, శైలజ, వేంపల్లె, వేముల, చక్రాయపేట మండలాలలోని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. **మైదుకూరు**: సమ్మెలో భాగంగా అంగన్వాడీలు పట్టణంలో బిక్షాటన చేశారు. అంగన్వాడీ కార్యకర్తలు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నుంచి పట్టణంలో ర్యాలీగా వెళ్లి బిక్షాటన నిర్వహించారు. దుకాణాల వద్దకు వెళ్లి ప్రభుత్వం జీతాలు పెంచలేదని,

మైదుకూరు : బిక్షాటన చేస్తున్న అంగన్వాడీలు

బిక్షం వేయాలని అంగన్వాడీలు బిక్షాటన చేశారు. అంగన్వాడీలు రోడ్డుమీదికి రప్పించిన జగన్మోహన్‌రెడ్డి అధికార కోల్పోయి రోడ్డున పడక తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు జి.శివకుమార్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీరాములు, షరీఫ్, జహంగీర్‌బాషా, రాహుల్, భారతి, ధనలక్ష్మి, చెన్నమ్మ, శోభ, రజియా వెంకటలక్ష్మి, లక్ష్మీదేవి, రమాదేవి, శివలక్ష్మి, వెంకటసుబ్బమ్మ, జ్యోతి, అనసూయ పాల్గొన్నారు. **ముద్దనూరు** : తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు గుడారం తొలగించి తలపై చీర కొంగుతో కప్పుకుని ఎండలోనే సమ్మె నిర్వహించారు. చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతు కనీస వేతనం కోసం సమ్మె చేస్తున్నామని దీక్షా శిబిరానికి ఏర్పాటు చేసిన గుడారం అద్దె అదనపు భారం కావడంతో గుడారం తొలగించినట్లు అంగన్వాడీ కార్యకర్తలు తెలిపారు. **దువ్వూరు** : ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అంగన్వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం, గంగమ్మ దేవాలయం నుండి పుల్లారెడ్డిపేట వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట మానవహారం నిర్వహించారు. ర్యాలీలో అంగన్వాడీ కార్యకర్తలు తన బిడ్డను చంకలో వేసుకొని ర్యాలీలో పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తిసర్కిల్)** : తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా టిడిపి ఇన్‌ఛార్జ్ సతీమణి మౌనిక మద్దతుగా నిలిచారు. తహశీల్దార్ కార్యాలయం నుంచి టిబి రోడ్డు మీదుగా గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి అక్కడ నుంచి

ఆంజనేయులు, కె.సుభాషిని, ఆర్.హుసేనమ్మ, సత్యవతి, కళావతి, విజయమ్మ, తులసమ్మ, వెంకట నరసమ్మ, వసంతమ్మ, శ్రీలత, లీలావతి, కళావతి, కృష్ణవేణి, ప్రమీల, ఉమాదేవి, మహాలక్ష్మి, రాధమ్మ, అరుణమ్మ పాల్గొన్నారు. **పులివెందుల టౌన్** : అంగన్వాడీల సమ్మెకు సిపిఐ మద్దతు తెలిపింది. కార్యక్రమంలో సిపిఐ పులివెందుల ఏరియా సమితి కార్యదర్శి వెంకట్రాములు, అంగన్వాడీలు సలీమా, స్వప్న, శ్రీలత, ఉష, ప్రవంతి, సుధా పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు** :చంటి పిల్లలకు ఒక తల్లిలా చెల్లెలా డాక్టర్ల నర్సులా సేవలందిస్తున్న అంగన్వాడీల న్యాయమైన కోర్కెలు ప్రభుత్వం తీర్చాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు నజీర్ అన్నారు. అంగన్వాడీలతో కలిసి గాంధీ విగ్రహం వరకు ర్యాలీలో పాల్గొని గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు జీలానిబాషా, సోషల్ మీడియా చైర్మన్ జానకిరాం జిల్లా ఉపాధ్యక్షుడు అల్లాబక్ష్, సమీర్‌బాషా, సైమన్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. **పోరుమామిళ్ల** : అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు భైరవ ప్రసాద్ పేర్కొన్నారు. సమ్మెకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్, జిల్లా కమిటీ సభ్యులు ఓబులాపురం విజయమ్మ మద్దతు తెలిపారు. అంగన్వాడీలు మేరీ, వినోద, దస్తగిరమ్మ, రేణుక, విజయమ్మ, జ్యోతిమ్మ, రమాదేవి, శ్రీదేవి, లక్ష్మీదేవి పాల్గొన్నారు

వేంపల్లె : సాష్టాంగ నమస్కారం చేస్తున్న అంగన్వాడీలు

దువ్వూరు : చంటి బిడ్డలతో ర్యాలీలో పాల్గొన్న అంగన్వాడీలు

ఆ ఇద్దరికి ఏమి చెప్పెనో!

అధికార పార్టీ నేతల్లో సర్వత్రా ఆసక్తి
ప్రత్యామ్నాయ అభ్యర్థుల్లో ఆశలు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి
జిల్లాలోని అధికార వైసిపిలో గుంభనం రాజ్యమేలుతోంది. 2024 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో టికెట్ల కేటాయింపులో భాగంగా మార్పులు చేర్పులకు తెరతీసిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్ర వ్యాప్తంగా టికెట్లు లభించని ఎమ్మెల్యేలతో ముఖాముఖి సంప్రదింపులకు తెరలేపారు. జిల్లాకు చెందిన ఇద్దరు సీనియర్ ఎమ్మెల్యేలను ఇటీవల పిలిపించుకుని మాట్లాడినట్లు ప్రచారం. సర్వేల్లో వెలుగులోకి వచ్చిన నెగిటివ్ అంశాలను వారి ముందుంచి ప్రస్తావించినట్లు తెలిసింది. ఆయా నియోజకవర్గాల్లో సర్వేలు ప్రత్యామ్నాయ అభ్యర్థులుగా పరిగణించిన వారిలో ఆశలు నెలకొన్నట్లు తెలుస్తోంది.

జిల్లాలో రాజకీయం వేడెక్కింది. అధికార, ప్రతిపక్ష పార్టీలనే తేడా లేకుండా టికెట్ల కేటాయింపుల్లో సిగపట్లు తప్పడం లేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బృందం రాష్ట్ర వ్యాప్తంగా సర్వేలు తేల్చిన అంశాల ఆధారంగా టికెట్లు లభించని ఎమ్మెల్యేలతో సంప్రదింపులు చేస్తున్న సంగతి తెలిసిందే. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, సజ్జల బృందం వేర్వేరుగా ఎమ్మెల్యేలతో చర్చలు నిర్వహించిన అనంతరం ముఖ్యమంత్రి జగన్ అపాయింట్ మెంట్ ఇప్పిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల వైసిపి అధిష్టానం బృందం కమలాపురం, మైదుకూరు ఎమ్మెల్యేలను పిలిపించుకుని సంప్రదింపులు చేసినట్లు ప్రచారం నడుస్తోంది. టికెట్ల కేటాయింపుల్లో మార్పులు, చేర్పుల్లో భాగంగా పిలిపించుకుని సంప్రదింపులు చేశారా, లేక ఇతర అంశాలపై సంప్రదింపులు చేశారా అనే విషయం తెలియడం లేదు. కమలాపురం ఎమ్మెల్యేను పది రోజుల కిందట, నాలుగు రోజుల కిందట మైదుకూరు ఎమ్మెల్యేను పిలిపించుకుని మాట్లాడినట్లు తెలుస్తోంది. జిల్లాలోని పులివెందుల మినహా మిగిలిన ఆరుగురు ఎమ్మెల్యేల్లో కమలాపురం, మైదుకూరు ఎమ్మెల్యేలను మినహాయిస్తే మిగిలిన కడప, బద్వేల్, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు ఎమ్మెల్యేల్లో ఎవరికి ఎప్పుడు పిలుపు వస్తుందోననే ఉత్కంఠ నెలకొంది. వీరిలో మైదుకూరు ఎమ్మెల్యే సీనియర్ నాయకులు కావడం, వయసు రీత్యా వచ్చిన ఇబ్బందులు పడుతున్నారనే వాదన నేపథ్యంలో ఎవరి పేరు నైనా సూచించారా, లేక ఆయనకు అధిష్టా నం ఏమి చెప్పిందనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. కమలాపురం ఎమ్మెల్యే విషయానికి వస్తే ముఖ్యమంత్రికి సమీప బంధువు కావడం, కుటుంబంలోని నాయకులు కావడంతో ఏమి చెప్పి ఉంటారనే ఉత్కంఠ నెలకొంది. టికెట్లు లభించని ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి జగన్ సంప్రదింపులు చేస్తున్న నేపథ్యంలో సర్వేల్లో వీరికి ప్రత్యామ్నాయ పేర్లు కలిగిన వారిలో ఆశలు రేకెత్తిస్తుండడం గమనార్హం. ఏదేమైనా ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే మార్పులు, చేర్పులు తప్పవనే సంకేతాలు వస్తున్నాయి.

సిఎం జగన్ పర్యటన ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి - కడప/బద్వేలు
ఈ నెల 23, 24, 25వ తేదీల్లో జిల్లాలో పర్యటించనున్న ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని కలెక్టర్ వి.విజయ్ రామరాజు తెలిపారు. బుధవారం కడప నగరంలోని రిమ్స్ హెలీప్యాడ్, రిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, సైకియాట్రిక్ హాస్పిటల్, కేన్సర్ కేర్ హాస్పిటల్, ఎల్.వి.ప్రసాద్ ఐ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లతో పాటు వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్లెడ్ లైట్లను కలెక్టర్, ఎస్పి సిద్దార్థ్ కౌశల్, జెసి గణేష్ కుమార్, కడప నగర కమిషనర్ జి.ఎస్.ఎస్.ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్‌డిఒ మధుసూదన్‌లతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆధునీకరించిన కలెక్టరేట్ ప్రధాన భవనాన్ని, ఆర్టీసీ బస్టాండ్ వద్ద నవీనీకరించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సర్కిల్, కోటిరెడ్డి సర్కిల్, 7 రోడ్స్ సర్కిల్‌లను, అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు సూచనలు జారీ చేశారు. అనంతరం ఎఎస్‌ఎల్ నిర్వహణలో భాగంగా కడప విమానాశ్రయం, అటు నుండి బద్వేలులో ఏర్పాట్లు పరిశీలించారు.

కడప ఎసిఎ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, అధికారులు

పేద విద్యార్థులకు వరం విద్యా దీవెన : డిఆర్ఒ

విద్యార్థులకు మెగా చెక్కును అందజేస్తున్న డిఆర్ఒ

ప్రజాశక్తి - కడప
పేద విద్యార్థులకు జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం వరం లాంటిదని డిఆర్ఒ గంగాధర్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విసి ద్వారా విద్యా దీవెన మూడవ విడత లబ్ధి మొత్తాన్ని విద్యార్థుల ఖాతాల్లో జమచేశారు. ఈ కార్యక్రమానికి కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష, బిసి కార్పొరేషన్ ఇడి బ్రహ్మయ్య, సోషల్ వెల్ఫేర్ జేడి సరస్వతి హాజరయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం జిల్లాకు సంబంధించి అర్హులైన 10 మంది విద్యార్థులకు మూడవ విడతగా మంజూరైన రూ.10379140ల మెగా చెక్కును విద్యార్థులు, వారి తల్లులకు అందజేశారు. ఈ సందర్భంగా గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ జగనన్న విదేశీ విద్యా పథకం ద్వారా పూర్తి స్థాయి ఫీజు రీయింబర్సుమెంటు సదుపాయాన్ని సిఎం అమలు చేశారన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాకు చెందిన విద్యార్థులు వారికి ఇష్టమైన యూనివర్సిటీల్లో అడ్మిషన్ పొంది ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఎపి సిఇఒ సుధాకర్‌రెడ్డి, డిఎస్‌డిఒ జగన్నాథ రెడ్డి, అడ్మిషన్ పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.

నిరసన తెలియజేస్తున్న మెడికల్ రెప్స్

కనీస వేతనాలు ఇవ్వాలి

ప్రజాశక్తి-కడప అర్బన్
మెడికల్ అండ్ సేల్స్ మెడికల్ రిప్రజెంటేటివ్స్‌కి 1974 సేల్స్ ప్రమోషన్ ఉద్యోగుల చట్టాన్ని అమలు పరచాలని, కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ రాష్ట్ర కమిటీ సభ్యులు రామాంజులరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కడపలో సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేల్స్ రిప్రజెంటేటివ్స్ అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్, సేల్స్ రిప్రజెంటేటివ్స్ 2 లక్షల మంది కార్మికులు ఒక్క రోజు సమ్మెలో భాగస్వాములైనట్లు తెలిపారు. కడప శాఖలో సభ్యులుగా ఉన్న 200 మంది సభ్యులు సమ్మెలోకి వెళ్లారని చెప్పారు. జిల్లా అధ్యక్షులు రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ అత్యవసర, నిత్యావసర మందుల ధరలు తగ్గించాలని, వైద్య పరికరాలపై జీఎస్టీ తీసివేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి శంకర నారాయణ మాట్లాడుతూ సేల్స్ అధారిత వేధింపులను ఆపివేసే విధంగా యాజమాన్యాల పై ప్రభుత్వాలు చట్టాలను తీసుకు రావాలని డిమాండ్ చేశారు. సమ్మెలో ఉపాధ్యక్షులు నరసింహులు, సభ్యులు పాల్గొన్నారు.

కంటి వైద్యానికి రూ.50 వేలు సాయం

ప్రజాశక్తి-వల్లూరు
వల్లూరు గ్రామానికి చెందిన బాబుకి కంటి ఆపరేషన్ నిమిత్తం రూ.50 వేలు ప్రొద్దుటూరు పట్టణంలోని ఆదరణ స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణ అందజేశారు. వల్లూరు గ్రామానికి చెందిన బేబీ జాన్‌కు చిన్న బాబు ఉన్నాడు. బాబు కంటికి సంబంధించి ట్రాబి క్యూలాక్టమి అనే వ్యాధితో బాధపడుతూ ఆ బాలుని కంటి ఆపరేషన్ కొరకు రూ.5 లక్షలు అవసరం కాగా కమలాపురంలోని మదర్‌థెరెసా సేవాసమితి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు జూటూరు విజయకుమార్ తన స్నేహితులకు చెప్పగా ముత్యాలపాటి విశ్వనాథకు తెలియజేయడంతో అందుకు స్పందించి సాయం చేశారు. కార్యక్రమంలో సేవా సంస్థ అధ్యక్షుడు విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

చెక్కును అందజేస్తున్న సత్యనారాయణ, విష్ణువర్ధన్

ఎస్ఎఫ్ఐ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-కడప అర్బన్
పోరుమామిళ్ళలో ఈ నెల 18, 19వ తేదీల్లో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ 27వ జిల్లా మహాసభలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు వినోద్ తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్వీర్యం చెసి పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుందన్నారు. రాబోవు రోజుల్లో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి విద్యార్థులతో కలిసి పోరాటాలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా ఎద్దు రాహుల్, జిల్లా కార్యదర్శి గండి సునీల్ కుమార్, ఉపాధ్యక్షులుగా వీరపోగు రవి, సోమిరెడ్డి పల్లె మనోజ్, సహాయ కార్యదర్శులుగా ఎర్రంపల్లి అజయ్, దుగ్గిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు నవీన్, రాకేష్, సుమంత్, పి.శైలు, మిగతా వారిని కోఆప్షన్ సభ్యులుగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. నూతన జిల్లా అధ్యక్ష్య, కార్యదర్శులు ఎద్దు రాహుల్, గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ విద్యారంగం బలోపేతం కోసం, సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిస్కారం కోసం, నాణ్యమైన విద్యా, ఉపాధి కోసం జిల్లా వ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

జిల్లా అధ్యక్షులు రాహుల్

జిల్లా కార్యదర్శి సునీల్

కాంట్రాక్టర్ లబ్ధి కోసమే డంపింగ్ యార్డ్

ప్రజాశక్తి - కడప
సిద్ధవటం మండలంలోని కడపా యపల్లె, లింగంపల్లి పంచాయతీలకు సంబంధించి డంపింగ్ యార్డ్‌ను కాంట్రాక్టర్ లబ్ధి కోసమే ఏర్పాటు చేశారని యువజన కాంగ్రెస్ రాజంపేట అసెంబ్లీ అధ్యక్షులు నంది మండలం వెంకటసుబ్బయ్య, కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిద్దయ్య అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతో కొన్ని రూ.లక్షలు ఖర్చు చేసి డంపింగ్ యార్డ్ నిరుప యోగంగా ఉందన్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

మాట్లాడుతున్న వెంకటసుబ్బయ్య, సిద్దయ్య

డిజిటల్ విద్యకు ప్రాధాన్యత : డిఇఒ

ప్రజాశక్తి-కడప సిటీ: డిజిటల్ విద్యా విధానానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తోందని డిఇఒ రాఘవరెడ్డి, ఎస్ఎస్ఎ పిఒ అంబవరం ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ సభా భవనంలో జిల్లాలోని సమగ్ర శిక్ష ఉద్యోగులు కంప్యూటర్ ఆపరేటర్, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, మండల్ లెవెల్ అకౌంట్టెంట్లు, సిఆర్‌పిలకు విద్యాశాఖ కార్యక్రమాల పైన ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు గతంలో ఎవరు చేయని విధంగా డిజిటల్ విద్యా విధానం ద్వారా బోధన అభ్యసన జరుగుతుందని గుర్తు చేశారు.. విద్యార్థులకు బైజుస్ కంటెంట్‌తో కూడిన ట్యాబులు అదే విధంగా తరగతి గదిలో బోధించడానికి ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్, స్మార్ట్ టివిలు ద్వారా బోధనా అభ్యసన జరుగుతుందని పేర్కొన్నారు. పాఠశాలకు మౌలిక వసతులకల్పనలో భాగంగా మనబడి నాడు నేడు కార్యక్రమం ద్వారా మూడు దశలలో పది రకాల పనుల ద్వారా తాగునీరు, టాయిలెట్స్ ప్రహరీ గోడ, గ్రీనరీ, వంటి వసతులను అన్ని రకాల ప్రభుత్వ పాఠశాలలకు సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దడం చేయడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చేయవలసిన పనులను క్లుప్తంగా వివరించారు. మండల వనరుల కేంద్ర సిబ్బంది అందరూ సమన్వయంతో జిల్లా కార్యాలయం నుంచి వచ్చిన పనులను వెనువెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు, జిల్లా విద్యాశాఖ సెక్టార్ల అధికారులు పాల్గొన్నారు.

'ఎల్ఐసిలో వేతన సవరణ చర్చలెప్పుడు?'

ప్రజాశక్తి-కడప అర్బన్
ఎల్ఐసి యాజమాన్యం వేతన సవరణ చర్చలు తక్షణం నిర్వహించాలని సిబ్బంది సంఘాల జాయింట్ ఫ్రంట్ నాయకులు చంద్రపాల్, రఘునాథరెడ్డి, సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం యూనియన్ అధ్యక్షుడు అవధానం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎల్ఐసి డివిజన్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఈ నెల 11, 12వ తేదీలలో చర్చలు అని ప్రకటించి, వాటిని వాయిదా వేయడంలో అంతర్యం ఏమిటని నిలదీశారు. బ్యాంకింగ్ రంగంలో వేతన సంవత్సరం చర్చలు కొలిక్కి వచ్చాయని, ఎల్ఐసిలో వేతన సవరణ గడువు ముగిసి 17 నెలలైనా ఇంకా చర్చలే ప్రారంభించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. 25 సంవత్సరాల పోటీ తర్వాత కూడా బీమా రంగంలో ఎల్ఐసిని అగ్రగామిగా, ప్రజలు ఆదరించే సంస్థగా నిలిపిన ఘనత సిబ్బందిదేనన్నారు. నూతన పెన్షన్ స్కీం వర్తించే సిబ్బంది విషయంలో 14 శాతం యాజమాన్య పిఎఫ్ వాటాపై తక్షణం నిర్ణయం ప్రకటించాలని కోరారు. సంస్థ అవసరాల మేరకు నూతన నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సంస్థ కార్యకలాపాలలో, సిబ్బంది సంబంధిత అంశాలలో యాజమాన్య ఏకపక్ష వైఖరిని తాము వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎల్లారెడ్డి, అక్బర్ బాషా, సరళ వారిజాతమ్మ, మహేశ్వర్ రెడ్డి, రాజు, కుమార్, అయ్యవా రెడ్డి, వసుప్రద, అమీనా పర్వీన్ పాల్గొన్నారు.

కరువు ప్రాంతంగా ప్రకటించాలి

ప్రజాశక్తి-చెన్నూరు
చెన్నూరును మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ డిమాండ్ చేశారు. బుధవారం రామాలయం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ వెంకటరమణకు వినతి పత్రం సమర్పించారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మండలంలో కెసి కెనాల్ కింద రైతులు పంటల సాగుకు సరిపడా నీరు రాకపోవడంతో వందలాది ఎకరాలు భూములు బీడు భూములుగా మారిపోయాయన్నారు. పచ్చటి పొలాలకు ప్రసిద్ధిగాంచిన చెన్నూరు ప్రాంతం నేడు కరువుకు నిలయంగా మారుతుందనిమ తెలిపారు. చెన్నూరును కరువు మండలంగా చేసే వరకూ పోరాటం చేస్తామన్నారు.

ఎరుకల సేవా సంఘం అధ్యక్షులుగా వెంకటరమణ

ప్రజాశక్తి-కడప అర్బన్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎరుకల సేవా సంఘం కార్యదర్శిగా కేద్రి వెంకట రమణను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస చక్రవర్తి ఉత్తర్వులు జారీ చేశారు. కేద్రీ వెంకటరమణ రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. నగరంలోని తారక రామనగర్‌కు చెందిన ఈయన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా, వైసిపి ఎస్టీ విభాగంలో సీనియర్ నాయకుడిగా పనిచేస్తున్నారు. ఎస్టీలకు చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర కార్యదర్శిగా నియమించారని రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస చక్రవర్తికి కృతజ్ఞతలు తెలిపారు.

వెంకటరమణ

ప్రభుత్వ సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-కడప అర్బన్ : ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న సేవలు ప్రశంసనీయమని వైసిపి వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు అహ్మద్ బాషా పేర్కొన్నారు. బుధవారం నగరంలోని ప్రేమాలయం నిరాశ్రయుల వసతి గృహంలో సిఎం పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కేక్ కటింగ్, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆశ్రమం మేనేజర్ శ్రీనివాసులు రెడ్డి, వైసిపి యువ నాయకులు నూర్ బాషా, సమీర్, ఖాసిం, అబ్బాస్, కలీం బాషా అభిమానులు పాల్గొన్నారు.

చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలి

ప్రజాశక్తి-కడప సిటీ : చట్ట సభల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని అలా చేయనిచో కేంద్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, ప్రధాన కార్యదర్శి త్రివిక్రమ్, బిసి పార్లమెంటు అధ్యక్షులు బొర్రా రామాంజనేయులు సలహాదారు సుంకేసుల ఖాదర భాష పేర్కొన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ జరగబోయే పార్లమెంటు సమావేశంలో బిసిల రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిసి సీనియర్ నాయకులు కళ్యా సుధాకర్, గురు స్వామి, మునిరత్నం గౌడ్, రామ్మూర్తి నాయుడు, నరసింహ మల్లికార్జున యాదవ్, నాగభూషణం, ఆచారి తగిలి వెంకటస్వామి, వెంకటేశ్వర్లు, దస్తగిరి రంగయ్య మల్లికార్జున యాదవ్, శ్రీనివాసులు సుబ్బారావు, నారాయణమ్మ, జయశ్రీ, జింక జయలక్ష్మి ధనలక్ష్మి, యువ నాయకులు సిఆర్ఐ సునీల్, నంద్యాల నాగరాజు, నంద్యాల సుబ్బరాయుడు పాల్గొన్నారు.

సిమెంట్ పరిశ్రమను సందర్శించిన విద్యార్థులు

ప్రజాశక్తి-కడప అర్బన్ : కెఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ సివిల్ ఇంజినీరింగ్ తృతీయ సంవత్సరం అభ్యసిస్తున్న విద్యార్థులు అండర్ గ్రాడ్యుయేట్ కరికులంలో భాగంగా బుధవారం ప్రముఖ భారతీ సిమెంట్ ఖర్మగారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పరిశ్రమ నిపుణులు సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు సిమెంట్ తయారీ ప్రక్రియ, ఉపయోగించిన యంత్రాలు, ఆధునిక సాంకేతిక, సైద్ధాంతిక భావనలు, ఉత్పత్తి ప్రక్రియను వివరించారు. విద్యార్థులు ప్రత్యక్షంగా గమనించారు. నిర్మాణ రంగంలో సిమెంట్ తయారికి ఉపయోగించే ముడి పదార్థం అవశ్యకత గురించి విద్యార్థులకు సందేశాలను చీఫ్ మేనేజర్ హ్యూమన్ రీసోర్స్ ఎస్.వి.గోపాల్ రెడ్డి నివృత్తి చేశారు. కార్యక్ర మంలో చీఫ్ మేనేజర్ ఇండస్ట్రియల్ రిలేషన్స్ పి.భార్గవ్‌రెడ్డి, చీఫ్ మ్యానుఫ్యాక్చర్ ఆఫీసర్ సాయి రమేష్, భారతీ సిమెంట్ పరిశ్రమ యాజమాన్యానికి, కందుల గ్రూప్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఎస్.ఎస్.మూర్తి, అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ ప్రేమ్ కుమార్, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎన్.అమరనాథ్ రెడ్డి కృత్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జి.వెంకటేశ్వర్లు, వి.వెంకట సుబ్బమ్మ, వై.దస్తగిరి పాల్గొన్నారు.

సిమెంట్ పరిశ్రమలో కెఎస్ఆర్ఎం విద్యార్థులు

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని 12వ కౌన్సిల్ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ప్రజలందరూ ప్రభుత్వానికి అండగా ఉన్నారన్నారు. వార్డులోని ప్రతి ఇంటికెళుతూ సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, వైస్ చైర్మన్ జైబున్నిసా, వార్డు ఇన్‌ఛార్జి యూసఫ్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులు నాగలక్ష్మిదేవిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

ప్రజాశక్తి - మైదుకూరు

ఉన్నత లక్ష్యాలతో విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని నంద్యాలంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణయ్య సూచించారు. మండలంలోని ఎన్ యర్రపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సుంకులగారిపల్లె ప్రాథమిక పాఠశాలలో బుధవారం అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా వెంకటరమణయ్య మాట్లాడుతూ తల్లిదండ్రులకు, గురువులకు గుర్తింపు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. విద్యా అమృత్ మహోత్సవ్ ప్రాజెక్టు ద్వారా జాతీయస్థాయిలో మొదటి స్థానంలోకి పాఠశాలను తీసుకురావడానికి కృషి చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మిదేవిని ఈ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో శివశంకర్, నేస్తం సేవ సంస్థ ప్రతినిధి కొగటం కొండారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయురాలు వరలక్ష్మి, వహీదా పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ యువసేన రాష్ట్ర ఉపాధ్యక్షులుగా 'సాకే'

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ఎపి ఎంఆర్‌పిఎస్ యువసేన రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సాకే నారాయణస్వామి మాదిగను నియమించినట్లు ఎంఆర్‌పిఎస్ అధికార ప్రతినిధి అమ్ములదిన్నె సుధాకర్ మాదిగ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఎపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలిగా దాసరిగాళ్ల రాజేశ్వరిని నియమించామన్నారు. రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణరాజు మాదిగ ఆదేశాల మేరకు నియమించామన్నారు. వచ్చే ఏడాది జనవరి 20న కడప మున్సిపల్ గ్రౌండ్‌లో జరుగబోవు మాదిగ ఉప కులాల రాజకీయ సమన్యాయ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. అన్ని రాజకీయ పార్టీలు మాదిగలకు సమానంగా సీట్లు, పదవులు ఇవ్వాలని కోరారు.

సాకే నారాయణస్వామి, దాసరిగాళ్ల రాజేశ్వరి

చట్టాలపై అవగాహన అవసరం

- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ ఎస్.బాబా ఫక్రుద్దీన్

ప్రజాశక్తి - కడప

లీగల్ లిటరసీ క్లబ్‌లో ఉన్న న్యాయ సంబంధిత పుస్తకాలను చదివి చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ అన్నారు. నగరంలోని గాంధీనగర్ మున్సిపల్ హైస్కూల్‌లో ఉన్న లీగల్ లిటరసీ క్లబ్‌ను బుధవారం ఆయన సందర్శించారు. న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం–2015 వివరించారు. కార్యక్రమంలో గాంధీనగర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సత్య సుజాతమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

ప్రమాదవశాత్తూ యువకుడి మృతి

ప్రజాశక్తి - ఒంటిమిట్ట

చెన్నై-కడప జాతీయ రహదారిలో ఉన్న రామతీర్థంలో ఓ యువకుడు ప్రమాదవశాత్తూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన మేరకు.. కడప సాయిపేటకు చెందిన బల్లి అఖిల్ తేజ (26) పుల్లారెడ్డి అనే ఒక నాయకుడు ఆధ్వర్యంలో తిరుమలకు పాదయాత్రగా పోతూ రామతీర్థంలో స్నానానికి దిగి ప్రమాదవశాత్తూ మృతి చెందాడు. అతనితోపాటు తిరుమలకు బయల్దేరిన వారు తిరుమలకు చేరుకున్నారు. అఖిల్ తేజ అతను కనపడకపోవడంతో తిరుమలలో ఫిర్యాదు చేశారు. మృతుడి సోదరుడు అఖిల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో బుధవారం ఒంటిమిట్ట ఎస్ఐ మధుసూదన్ రావు దర్యాప్తు చేశారు. రామతీర్థంలో ఉన్న అఖిల్‌తేజ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించారు.

హుండీ దొంగ అరెస్టు

ప్రజాశక్తి - లింగాల

మండలంలోని అంబకపల్లిలో మూడు నెలలు కిందట జరిగిన గంగమ్మ దేవాలయంలో హుండీ దొంగతనం కేసులో బుధవారం పవన్‌కుమార్ అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. ఎస్ఐ వివరాలు మేరకు.. డిఎస్‌పి వినోద్‌కుమార్, సిఐ బాల మద్దిలేటి ఆదేశాల మేరకు అంబకపల్లి క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు పోలీసులు చూసి పారిపోతున్నారు. వీరిలో పవన్‌కుమార్‌ను పట్టుకుని విచారించగా అంబకపల్లి గ్రామ దేవాలయంలో హుండీ దొంగతనం చేసిన వ్యక్తిగా తెలిసిందని పోలీసులు తెలిపారు. అతని వద్ద నుండి రూ.35వేలు, సిద్ధవటం మండలంలో గంగమ్మ దేవాలయంలో హుండీ దొంగతనం చేసిన కేసులో రూ.4,600 స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు పంపామని ఎస్ఐ తెలిపారు.

దొంగ అరెస్టు చూపుతున్న పోలీసులు

పాఠశాల స్థలం కబ్జా

పాఠశాల ప్రాంగణ స్థలం ఆక్రమణకు గురికాకుండా చూడాలని విద్యార్థులు, తల్లిదండ్రుల వేడుకోలు

ప్రజాశక్తి - కొండాపురం

కావేవీ కబ్జాకు అనర్హం అన్నట్లుంది ఆక్రమణదారుల నిర్వాహం. కబ్జాదారులు రోజురోజుకూ రెచ్చిపోతున్నారు. ఇప్పటికే వాగులు, వంకలు, కొండలు కబ్జాకు గురై పునరావాస కాలనీలకు స్థలం కేటాయింపులకే కరువైపోయింది. పునరావాస స్థలాలు ఎక్కడాలేవంటూ అధికారులు అంటుండగా కబ్జాదారులు మాత్రం ఇప్పటికీ ఆక్రమిస్తూనే ఉన్నారు. కొండల నుంచి వచ్చే నీటి ప్రవాహానికి ఉన్న పెద్దపెద్ద వంకలు సైతం ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. వీటిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదనే విమర్శలున్నాయి. ప్రస్తుతం ఇవేవీ చాలవన్నట్లు పాఠశాల ప్రాంగణాన్ని కూడా కబ్జాదారులు వదలడంలేదు. పాఠశాల ప్రాంగణాన్ని ఆక్రమించేందుకు కొందరు ప్రయత్నిస్తుండడంతో విద్యాశాఖాధికారులు తలలు పట్టుకుంటుఆన్నరు. రామచంద్ర నగర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాల భవనం ఎదురుగా ఉన్న కొంత ఖాళీ స్థలాన్ని పిల్లలకు ఆటస్థలం, ప్రార్థనా స్థలంగా ఉపయోగించుకుంటున్నారు. ఈ స్థలాన్ని కూడా కబ్జా చేయాలని ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. రోడ్లు కావాలని కొందరు, వ్యాపారాలకు కావాలని మరికొందరు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. పాఠశాలలో స్థలం కబ్జా కాకుండా విద్యార్థులకే ఉపయోగపడేలా చూడాలని, పరిష్కారం చూపాలని ఇప్పటికే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఉన్నారు. అధికారులు పాఠశాల ప్రాంగణానికి స్థలాన్ని అధికార పూర్వకంగా కేటాయించకపోవడంతో.. ఇదే అదనుగా భావించిన కబ్జాదారులు రెచ్చిపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్థలాలు, వాగులు, వంకలు కబ్జాకు గురికాకుండా అధికారులు కాపాడాలని ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

రామచంద్రనగర్ పాఠశాల ప్రాంగణం

ఉపాధ్యాయుల సమస్యలపై నిర్లక్ష్యం తగదు

మాట్లాడుతున్న విజయకుమార్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యం తగదని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి విజయకుమార్, మహేష్‌బాబు అన్నారు. స్థానిక నడింపల్లె ఉర్దూ పాఠశాలలో బుధవారం మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా వారు మాట్లాడుతూ జిల్లా పరిషత్, మండల పరిషత్ ఉపాధ్యాయులకు సాధారణ బదిలీలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం.. మున్సిపల్ ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు చేపట్టకపోవడం అన్యాయమన్నారు. బదిలీలు, పదోన్నతుల్లేక మున్సిపల్ ఉపాధ్యాయులు ఇబ్బందులుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి పట్ల రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతోందన్నారు. మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో అన్ని పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలన్నారు. 2022జూన్‌లో మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీసులు మున్సిపల్ యాజమాన్యం నుండి పాఠశాల విద్యాశాఖ పర్యవేక్షణలోకి వచ్చాయని యుటిఎఫ్ ప్రత్యేకకృషి వల్ల సేవా పుస్తకాలు, క్యాడర్‌స్ట్రెంత్ సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే ఈనెల 30న విజయవాడలో రాష్ట్రస్థాయి ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రవీంద్రుడు, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గంగాధర్, గంగన్న, గౌరవాధ్యక్షులు కొండయ్య, జిల్లా కౌన్సిలర్ నాగరాజు, రాష్ట్ర నాయకులు రఫీయుద్దీన్, ప్రధానోపాధ్యాయులు ఇమామ్‌హుసేన్ పాల్గొన్నారు.

సదస్సులు రైతుకు బలాన్నిస్తాయి

ప్రజాశక్తి - మైదుకూరు

అవగాహన సదస్సులు రైతులకు బలాన్నిస్తాయిన డాక్టర్ వైఎస్ఆర్ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ కరుణశ్రీ తెలిపారు. మండలంలోని వనిపెంట కెవికె కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో కరుణశ్రీ మాట్లాడుతూ పంట సాగులో అన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమస్యలు ఎప్పటికప్పుడు మారిపోతూ ఉంటాయని, సదస్సులు రైతులకు కొత్త బలాన్నిస్తాయని పేర్కొన్నారు. వనిపెంట కెవికెలో ఈనెల 19 నుండి 20వ తేదీ వరకు పసుపు సాగులో యాజమాన్య పద్ధతులపై జిల్లాస్థాయి అవగాహన సదస్సులు నిర్వహించారు. బుధవారం పులివెందుల అరటి పరిశోధన సంస్థ అధిపతి, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుశీల ఆధ్వర్యంలో నిర్వహించారు. డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు డాక్టర్ నారం నాయుడు ముఖ్యఅతిథిగా పసుపు సాగులో మనదేశంలో ప్రస్తుత పరిస్థితులు పరిశోధనలో వెల్లడైన కొత్త విషయాలు, మైదుకూరు పసుపు రకం గురించి రైతులకు అవగాహన కల్పించారు. వనిపెంట కెవికె సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం బాలకృష్ణ పసుపు సాగులో ఎదుర్కొంటున్న సమస్యలు, స్థానికంగా ఎదురవుతున్న సవాళ్ల గురించి వివరించారు. సదస్సులో శాస్త్రవేత్తలు, రైతులు హాజరయ్యారు.

బ్రోచర్ విడుదల చేస్తున్న శాస్త్రవేత్తలు

ముందస్తుగా సిఎం జగన్ పుట్టినరోజు వేడుకలు

కేక్ తినిపించుకుంటున్న ఎంపిపి, వైసిపి నాయకులు

ప్రజాశక్తి - ఖాజీపేట

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు ముందస్తు సంబరాలను వైసిపి నాయకులు బుధవారం నిర్వహించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి అబూబకర్ సిద్ధిక్ ఆధ్వర్యంలో పార్టీ ముఖ్యనాయకులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎపిఐఐసి రాష్ట్ర డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్‌రెడ్డి, ఆంజనేయకొట్టలు సర్పంచ్ పెద్దిరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, వైసిపి ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గుజ్జల మురళి పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినూత్నంగా కళాశాల విద్యార్థులు వైయస్ జగన్ చిత్ర పటాలను పట్టుకొని జగన్ మామయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు అంటూ నినాదాలు చేశారు. విద్యార్థులతో కలిసి వైసిపి నాయకులు కేక్ కట్ చేశారు. అనంతరం వైసిపి మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫిజ్, కౌన్సిలర్లు పార్నపల్లి కిషోర్, కోడి రమణ, కొండలు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న వైసిపి నాయకులు

సిబ్బందితో మాట్లాడుతున్న విద్యుత్ సిఇ రమణ

నిరంతరం విద్యుత్ అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి - సింహాద్రిపురం

ప్రజలకు నిరంతరాయం విద్యుత్ అందించడానికి సిబ్బంది కృషి చేయాలని జిల్లా విద్యుత్ శాఖ అధికారి రమణ సూచించారు. సింహాద్రిపురం సబ్ స్టేషన్‌లో బుధవారం ఆయన సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా విద్యుత్ అందించాలన్నారు. సిబ్బంది విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో విద్యుత్ డిఇ శ్రీనివాసులు, ఎడిఇలు గురుమోహన్, శ్రీకాంత్, ఎఇ సుబ్రమణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

పులివెందులలో కలెక్టర్, ఎస్‌పి పర్యటన

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటన సందర్భంగా ఆయన పర్యటించే పలు ప్రాంతాలను కలెక్టర్ విజయ్‌రామరాజు బుధవారం సాయంత్రం పరిశీలించారు. హెలిప్యాడ్ నుంచి వచ్చే రోడ్డు మార్గాలను జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, పాడా ప్రత్యేక అధికారి అనిల్‌కుమార్‌రెడ్డి, ఎస్పీ సిద్ధార్థ కౌశల్, ఆర్డీవో వెంకటేశ్వరులు, పులివెందుల డిఎస్పి వినోద్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వచ్చే రోడ్డు మార్గానికి మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు.

బిపిఎంను పరామర్శించిన అధికారి

ప్రజాశక్తి - చక్రాయపేట

మండలంలోని బాల తిమ్మాయ గారిపల్లె(ఎస్‌ఒ) కొండవాండ్లపల్లి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గంగిరెడ్డిని బుధవారం కడప సౌత్ సబ్ డివిజనల్ అధికారి సుబ్బరాయుడు పరామర్శించారు. గంగిరెడ్డికి ఇటీవల గుండెకు సంబంధించి శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పరామర్శించి, ఆరోగ్య వివరాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో సౌత్ సబ్ డివిజన్ గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం కార్యదర్శి శోభన్‌బాబు, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు నరహరి, నాగభూషణం పాల్గొన్నారు.

గంగిరెడ్డిని పరామర్శిస్తున్న సుబ్బరాయుడు

శ్రీ కోదండరామస్వామి దేవాలయం
టి.సండ్రపల్లి (గ్రా), గోపవరం (మం), వై.యస్.ఆర్. కడప జిల్లా.
e-Procurement Tender
NIT NO. P1/COE/1429/2023 Dt: 15.11.2023
దేవాలయ పున: నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
ఇట్లు : ధర్మకర్త



ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న లక్ష్మిరెడ్డి

'లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం'

ప్రజాశక్తి - కడప అర్బన్

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతమైందని ఆపార్టీ సీనియర్ నాయకులు అలంఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డి పేర్కొన్నారు. ఆ మేరకు బుధవారం ఆయన నగరంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద యువగళం పాదయాత్ర విజయోత్సవ సంబరాల్లో భాగంగా బాణాసంచా పేల్చి, స్వీట్స్ పంచుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన పోవాలని, ప్రజలను చైతన్యపరుస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ లోకేష్ యువగళం పాదయాత్ర సాగిందన్నారు. అడుగడుగునా ప్రభుత్వం ఇబ్బందులు పెట్టినా విజయవంతమైందన్నారు. అన్ని వర్గాల ప్రజల సమస్యలు, కష్టాలు తెలుసుకుంటూ యువగళం పాదయాత్రను పూర్తి చేశారని తెలిపారు. పాదయాత్ర పూర్తయిన సందర్భంగా విజయనగరంలో బుధవారం గొప్ప బహిరంగసభ నిర్వహించారన్నారు. టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. కార్యక్రమంలో కడప జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, 13వ డివిజన్ ఇన్‌ఛార్జి బోగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, మాజీ వార్డు నెంబర్ జయరామిరెడ్డి, తెలుగు యువత నగర ప్రధాన కార్యదర్శి హరినాథ్‌రెడ్డి, మాజీ ఎంపిటిసీ కుమారుడు మురళిమోహన్‌రెడ్డి, స్టేట్ మైనార్టీ కార్యదర్శి నజీర్, 47వ డివిజన్ సీనియర్ నాయకులు వీరభద్రయ్య, కడప జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాదెళ్ల దస్తగిరి, 39 వ డివిజన్ సీనియర్ నాయకులు ఇలియాజ్, గౌస్‌పీరు, చాన్‌బాషా, మహిళా సీనియర్ నాయకులు చిప్పగిరి మీనాక్షి, తాటగిరి నిర్మల, అమరావతి, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి - ఖాజీపేట

రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ టిడిపికి పట్టం కడితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మైదుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. మండలం లోని పుల్లూరు పంచాయతీ పరిధిలోని సర్వర్‌ఖాన్‌పేటలో బుధవారం భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.. వైసిపి ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసహనంతో ఉన్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రజలంది వైసిపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. టిడిపి మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండలశాఖ అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, మండల సీనియర్ నాయకులు సందుల నాగశివారెడ్డి, తుట్టే రాము యాదవ్, జానకిరామ్ నాయుడు, సరిటాల వీరయ్య, పత్తూరు ఉప సర్పంచ్ ముత్తూరు రమణ నాయుడు, ఇరగంరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ముస్లిం మైనారిటీ నాయకులు కమలాపురం ఫరూక్ అహ్మద్, కమలాపురం గౌస్ మొహిద్దీన్, సిద్దారం ఖదీరుల్లా, గోవింద్ సుబ్బయ్య, కొంగాని వెంకటసుబ్బయ్య, త్రిపురవరం హరినాథ్‌రెడ్డి, నంద్యాల సుబ్బయ్య యాదవ్, జెండాల మహబూబ్ బాషా, రామానాయుడు, దాసరి రవి ప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.

జాతీయ సైన్స్ ప్రదర్శనలో రాష్ట్ర స్థాయికి రాహిత్య ఎంపిక

ప్రజాశక్తి - వేంపల్లె

జాతీయ సైన్స్ ప్రదర్శనలో వేంపల్లె మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలకు చెందిన బి.రాహిత్య అనే విద్యార్థి రాష్ట్రస్థాయి సైన్స్ ప్రదర్శనకు ఎంపికైనట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ హరిత తెలిపారు. చాపాడు మండలంలోని ఢిల్లీ పబ్లిక్ పాఠశాలలో మంగళవారం జరిగిన జిల్లాస్థాయి సైన్స్ ప్రదర్శనలో తమ పాఠశాల బి.రాహిత్య ప్రతిభ చూపినట్లు తెలిపారు. రాహిత్య ప్రదర్శించిన ప్రాజెక్టుకు గుర్తింపు రావడంతో రాష్ట్రస్థాయికి ఎంపికైనందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

IN THE COURT OF THE HON'BLE IV ADDL. JUNIOR CIVIL JUDGE-CUM- SPECIAL MOBILE COURT: : KADAPA
O.S.No.811/2021
Akepati Subhasini. ...Plaintiff
Vs
Kamanuru Venkata Narayana Reddy, s/o. K.Rami Reddy, aged about 52 years, Hindu, resident of MIGH: 1/2239, C-02-455-002, First Floor, A.P .H.B. Colony, Beside Telugu Desam Party Office, Kadapa City. ...Defendant
SUMMONS TO THE DEFENDANT
That the Plaintiff filed the above suit for recovery of amount under Promissory Note and the matter is posted to 12.1.2024 for you appearance. Please take notice and appear on 12.1.2024 at 10.30 AM in the above Court, either in person or through Advocate , failing which the matter will be heard and disposed in your absence.
//By Order of the Court//
M.VENKATA RAMANA
Advocate,
Kadapa.

INTHE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE : KADAPA
I.A.No: 1895 of 2022 in Transfer O.P.No: 33 of 2022
Sri Lakshmi Narayana Cloth Stores, represented by its proprietor, BUSETTY SATHYA NARAYANA, he is not the Proprietor since September-2020,Hindu, Business, shop No. 9, Vastrabharathi Cloth Market, Opposite:APSRTC Bus-stand, Proddatur-516360 , Kadapa District, resident of Door No: 21/ 236, H.No.29, Lakshmi Nagar, Mydukur Road, Proddatur, now residing at Door No: 20/ 720-1, Co-Operative Colony, Kadapa city. ...Petitioner/Defendant
Vs
2) BUSETTY NASA RANI wife of B.U.M. CHENNAIAH @ BUSETTY UMA MAHESWARA CHENNAIAH, Hindu, aged about 48 years, residing at Door No:11/36, Lakshmi Nagar, Mydukur Road, Proddatur town, Kadapa District. ...Respondent No.2/Plaintiff
In O.S.No: 207 of 2021 (on the file of Prl.Junior civil judge, Proddatur
NOTICE TO RESPONDENT NO:2 UNDER ORDER 9 RULE 9 C.P.C. READ WITH SECTION 151 OF C.P.C
Where as the Petitioner herein filed the above I.A.No: 1895 of 2022 in Transfer O.P.No: 33 of 2022 against you bei1lg Respondent No: 2 and another for restoration of the said Transfer O.P.No.33 of 2022 and said I.A.No:1895of 2022 stands posted on 24-12-2023 for your due appearance therefore you being the Respondent No: 2 here by Instructed to appear before the Hon'ble court on 24-12-2023 at 10-30 A.M sharp personally or through an Advocate, failing which the matter will be decide as Ex-parte.
//By Order of the Hon'ble Court//
S.M.D.KHALEEL GHOUSE & P. ABBAS KHAN
Advocates For Petitioner

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE: KADAPA
Insolvency Petition No.68 of 2023.
Between:
Charu Naga Munendra, Son of late Charu Munaiah, aged about 50 years, Business, residing in D.No.5/475-2 , Ravindra Nagar, Kadapa City & YSR District. ...Petitioner
And
1. Somala Lakshmi Narayana Reddy, Son of Somala Bali Reddy, aged about 72 years, residing in D.No.66/108-5, Marati Street, Ravindra Nagar Post, Kadapa City and YSR District. Cell:9701124898.
2. Juturu Ramakrishna Reddy, Father's name not known, aged about 55 years, residing in D.No.E-09-202, opposite Shiram Finance, R.T.C. Colony, Kadapa City and YSR District. Cell:6301067022 , 9381024467.
3. Juturu Padmavathamma, Wife of Juturu Ramakrishna Reddy, aged about 48 years, residing in D.No.E-09-202 , opposite Shiram Finance, R.T.C. Colony, Kadapa City and YSR District. Cell:6301067022, 9381024467.
4. Y.Chenna Kesava Reddy, Son of late Y.Chenna Reddy, aged about 50 years, residing in Mammusidhipalli Village, Ramapathadu Panchayat, Pendlimarri Mandal, YSR District. Cell: 9177825587.
5. Kakarla Subba Reddy, Father's name not known, aged about 60 years, residing in D.No.39/406-3, 2nd Floor, 8th Lane, Vivekanandha Nagar, Kadapa City and YSR District. Cell:9440416611, 8919416848.
6. M.Chenna Reddy, Father's name not known, aged about 72 years, residing in Dollathapuram Village, Padigala Palli Village, C.K.Dinne Mandal, YSR District. Cell:9676201884.
7. M.Rajasekharam, Father's name not known, aged about 52 years, residing in D.No.58/384-1-2, Bongula Factory, beside Tilak Nagar, Pabbapuram Road, Kadapa City and YSR District. Cell:9290688734.
8. M.Jaganadhan Reddy, Son of M.Bali Reddy, aged about 49 years, residing in Jagamareddypalli Village, Papathadu Panchayat, Pendlimarri Mandal, YSR District. Cell:9550045967.
9. M.Malli Reddy, Father's name not known, aged about 50 years, residing in Lakshmi Venkateswara Rice Store, Industrial Estate Main Road, RIMS Road, Kadapa City and YSR District. Cell:9704312917.
10. Palla Chandrasekhar, Son of P.Chowdaiah, aged about 45 years, working as Teacher, Hyderabad Public School, RIMSRoad, Kadapa City and YSR District. Cell:9849948436. ...Respondents
GENERAL NOTICE
పైన తెలిపిన పిటిషనరు Insolvency Petition ను U/S 10 of Provincial Insolvency Act 1920 ప్రకారం పైన తెలిపిన ప్రతివాదులపై దాఖలు చేసియున్నారు. సదరు Insolvency Petitionని కోర్టువారు 10.01.2024 తేదికి వాయిదా వేసియున్నారు. ఎవరికైన ఆక్షేపణలు వున్న ఎడల పై కోర్టు యందు పై తేదీన 10.30 ని॥లకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలయునని ఈ జనరల్ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.
//By Order of the Court//
K.B.VENKATA SIVAIAH,
B.Com., B.L.,
Advocate,
Kadapa City & District.